www.methukuseema news
Methuku Seema

# మెతుకు సీమ

నిత్యం - ప్రజల పక్షం
తెలుగు డిజిటల్ దిన పత్రిక

హైదరాబాద్ | సంపుటి :01 | సంచిక :10 | మంగళవారం | 29 అక్టోబర్ 2024

Published from : Hyderabad,Sanagareddy
పేజీలు :05 వేల : 5.00

మెతుకు సీమ
నిత్యం - ప్రజల పక్షం
తెలుగు దిన పత్రిక
మీ ప్రాంతంలో జరుగుతున్న అవినీతిని బయట పెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలనా కథనాలకు కేరాఫ్ గా నిలిచిన ' మెతుకు సీమ '
విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలంగా దూసుకెళ్తున్న ' మెతుకు సీమ '
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా,
నియోజకవర్గం జిల్లాల వారీగా విలేకరులు కావలెను,
9032793832 , 8848667610



సచివాలయ సిబ్బంది

# రెచ్చగొట్టే పోస్టులు పెడితే జాగ్రత్త!



2 లో

హైదరాబాద్ లో నెలరోజుల

**పాటు ఆంక్షలు**

నగరంలో అల్లర్లు సృష్టించేందుకు కుట్రలు

పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ ఆదేశాలు

## సెక్రటేరియట్ చుట్టూ 2 కి.మీల వరకు 144 సెక్షన్ అమల్లో ఉంది

- పోలీసుశాఖకు వ్యతిరేకంగా ఎలాంటి పోస్టులను షేర్, లైక్ చెయ్యొద్దు
- సీఎస్వో కీలక ఆదేశాలు
- సిబ్బంది కదలికలు, సోషల్ మీడియాపై నిఘా
- తప్పు జరిగితే వెంటనే శాఖాపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరిక

హైదరాబాద్,అక్టోబర్ 29 ( మెతుకు సీమ న్యూస్) : తెలంగాణ సచివాలయపరిధిలో ఆంక్షలు విధించారు. ముట్టడి చర్యలతో అప్రమత్తమైన ప్రభుత్వం ఆంక్షలు విధించింది. సచివాలయ భద్రతా సిబ్బందికి చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ (సీఎస్ వో) పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. సచివాలయం చుట్టూ 2 కి.మీ వరకు 144 సెక్షన్ అమల్లో ఉందన్నారు. సిబ్బంది కదలికలు, సోషల్ మీడియాపై నిఘా ఉందన్నారు. పోలీసు అధికారులపై రెచ్చగొట్టే పోస్టులు పెట్టే వాట్సప్ గ్రూపుల నుంచి ఎగ్జిట్ కావాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రభుత్వం, పోలీసు శాఖకు వ్యతిరేకంగా ఎలాంటి పోస్టులు షేర్, లైక్ చేయొద్దన్నారు. తప్పు జరిగితే వెంటనే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కాగా బెటాలియన్ కానిస్టేబుళ్లు సెక్రటేరి యట్ ముట్టడికి పిలుపునివ్వడంతో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. సెక్రటేరియట్ వద్ద భద్రత కట్టుదిట్టం చేశారు. సచివాలయం చుట్టూ భారీగా పోలీసులను మోహరించారు. పరిపాలన సౌధం చుట్టూ 163 సెక్షన్ విధించారు. సెక్రటేరియట్ పార్కింగ్ గ్రౌండ్లో సుమారు 200 మంది సిబ్బందిని మోహరించారు. ఎన్టీఆర్ స్టేడియం వద్ద పోలీసు వాహనాలు, సిబ్బందిని సిద్ధంగా ఉంచారు. కాగా, వీడియోలు తీయడానికి మీడియాకు అనుమతి లేదని పోలీసులు చెప్పారు.


## తెలంగాణలో భారీగా ఐఏఎస్‌ల బదిలీలు

- రంగారెడ్డి, నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల కలెక్టర్లుగా.. నారాయణ రెడ్డి, త్రిపాఠి, హనుమంతరావు - ఉత్తర్వులు జారీచేసిన సీఎస్ శాంతికుమారి

హైదరాబాద్,అక్టోబర్ 29 ( మెతుకు సీమ న్యూస్) : తెలంగాణలో భారీగా ఐఏఎస్‌లను బదిలీ చేశారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా నారాయణ రెడ్డి, నల్గొండ జిల్లా కలెక్టర్‌గా త్రిపాఠి, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్‌గా హనుమంతరావు నియమితులయ్యారు. పురపాలక శాఖ డైరెక్టర్‌గా టీకే శ్రీదేవి, సీసీఎల్ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా మంద మకరందు, పర్యాటక శాఖ డైరెక్టర్‌గా జెడ్‌కే హనుమంతు బదిలీ అయ్యారు. దేవాదాయ శాఖ డైరెక్టర్‌గా హనుమంతుకు అదనపు బాధ్యతలు అప్పగించారు. రాష్ట్ర ప్రాధాన్య ప్రాజెక్టుల కమిషనర్‌గా శశాంక, ఐ అండ్ పీఆర్ ప్రత్యేక కమిషనర్‌గా ఎస్.హరీశ్ బదిలీ అయ్యారు. విపత్తు నిర్వహణ శాఖ సంయుక్త కార్యదర్శిగా హరీశ్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఆర్ అండ్ ఆర్, భూసేకరణ కమిషనర్‌గా వినయ్ కృష్ణా రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ సంయుక్త కార్యదర్శిగా ఆయేషా మస్రత్, డెయిరీ కార్పొరేషన్ ఎండీగా కె.చంద్రశేఖర్ రెడ్డి, నిజామాబాద్ మున్సిపల్ కమిషనర్‌గా ఎస్.దిలీప్ కుమార్, ఎస్సీ అభివృద్ధి కార్పొరేషన్ ఎండీగా ఎస్.క్షితిజ, జీహెచ్ఎంసీ అర్బన్ ఫారెస్ట్రీ అదనపు కమిషనర్‌గా సుభద్రాదేవి, వికారాబాద్ డీఎఫ్ఓగా జి.జ్ఞానేశ్వర్‌లను బదిలీ చేశారు. రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ ఎండీగా కొర్రా లక్ష్మిని బదిలీ చేశారు. కొర్రా లక్ష్మికి స్టేట్ ఆర్ట్ గ్యాలరీ డైరెక్టర్‌గా అదనపు బాధ్యతలను అప్పగించారు. వాణిజ్య పన్నుల శాఖ అదనపు కమిషనర్‌గా నిఖిల్ చక్రవర్తికి అదనపు బాధ్యతలు అప్పగించారు. క్రీడాశాఖ సంచాలకులుగా సోనీ బాలదేవికి అదనపు బాధ్యతలు అప్పగించారు.

## హైడ్రా బ్లాక్‌మెయిల్ సంస్థ... రేవంత్ రెడ్డిపై హత్య కేసు నమోదు చేయాలి - కేటీఆర్

- కూకట్‌పల్లిలో బుచ్చమ్మ కుటుంబాన్ని పరామర్శించిన కేటీఆర్
- నోటీసులు ఇవ్వకుండానే పేదల ఇళ్లు కూలగొడతారా? అని ఆగ్రహం
- ప్రభుత్వమే అనుమతులిచ్చి... ఇప్పుడు కూలగొట్టడంపై కేటీఆర్ ఆగ్రహం



హైదరాబాద్,అక్టోబర్ 29 ( మెతుకు సీమ న్యూస్) : సీఎం రేవంత్ రెడ్డి, హైడ్రాపై హత్య కేసు నమోదు చేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. హైడ్రా కూల్చివేతల భయంతో కూకట్‌పల్లిలో ప్రాణాలు కోల్పోయిన బుచ్చమ్మ కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ... అర్థం పర్థం లేకుండా ఆనాలోచితంగా గుడ్డెద్దు చేలో పడినట్లు ఇష్టమొచ్చినట్లు కూకట్‌పల్లిలోని నల్ల చెరువు వద్ద కూల్చివేశారని మండిపడ్డారు. హైడ్రా అనే బ్లాక్‌మెయిల్ సంస్థను పేదల మీదకు ఉసిగొల్పి.. నోటీసులు ఇవ్వకుండానే మీ ఇళ్లు కూలగొడతామంటూ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం భయానక వాతావారణం సృష్టించిందని ఆరోపించారు. పిల్లలు పుస్తకాలను తీసుకుంటామంటే కూడా తీసుకోనివ్వకుండా పేదల ఇళ్లు కూలగొడుతున్నారని ధ్వజమెత్తారు. ఎక్కడ తన ఇల్లు కూలగొడతారేమోనని ఆందోళనతో బుచ్చమ్మ ఆత్మహత్య చేసుకున్నట్లు చెప్పారు. బుచ్చమ్మ కుటుంబాన్ని చూస్తే బాధేస్తోందన్నారు. బుచ్చమ్మ కుటుంబానికి అండగా ఉంటామన్నారు. ప్రభుత్వమే అనుమతులు ఇచ్చి... పన్నులు కట్టించుకొని... ఇప్పుడు అదే ప్రభుత్వం కూలగొడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైడ్రా కారణంగానే బుచ్చమ్మ ఆత్మహత్య చేసుకుందన్నారు. ఇది ఆత్మహత్య కాదని, హైడ్రా అనే సంస్థతో రేవంత్ రెడ్డి చేయించిన హత్య అన్నారు. రేవంత్ ప్రభుత్వం దిక్కుమాలిన చర్యలతో పేదలు

# కేటీఆర్ బావమరిది ఫాంహౌస్‌లో రేవ్ పార్టీ జరిగినట్లు ప్రభుత్వం చెప్పలేదు - యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**- 111 జీవోను అతిక్రమిస్తూ రాజ్ పాకాల ఇల్లు ఎలా నిర్మించారని నిలదీత - మంత్రిగా పని చేసిన కేటీఆర్‌కు వారెంట్ ఎలా ఇస్తారో తెలియదా? అని ప్రశ్న - రాజ్ పాకాల మీడియా ముందుకు వచ్చి ఉండే బాగుండేదన్న శ్రీనివాస్ రెడ్డి**



హైదరాబాద్,అక్టోబర్ 29 ( మెతుకు సీమ న్యూస్) : కేటీఆర్ బావమరిది రాజ్ పాకాల ఫాంహౌస్‌లో రేవ్ పార్టీ జరిగిందని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎక్కడా చెప్పలేదని, రేవ్ పార్టీ జరిగినట్లు మీడియాలో మాత్రమే కథనాలు వచ్చాయని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. అసలు, 111 జీవోను అతిక్రమిస్తూ రాజ్ పాకాల జన్వాడలో ఇల్లు ఎలా నిర్మించారని ప్రశ్నించారు. పదేళ్లు మంత్రిగా పని చేసిన కేటీఆర్‌కు వారెంట్ ఎలా ఇస్తారో తెలియదా? అన్నారు. అయినా కేసీఆర్ హయాంలో ఫాంహౌస్‌లో స్టింగ్, కోవర్ట్ ఆపరేషన్లు జరిగినట్లుగా ఇప్పుడు జరగడం లేదన్నారు. జన్వాడ ఫాంహౌస్‌లో ఎలాంటి స్టింగ్ ఆపరేషన్ జరగలేదని గుర్తుంచుకోవాలన్నారు. జూబ్లీహిల్స్ హైలైఫ్ పబ్‌కు రాజ్ పాకాల గతంలో యజమానిగా ఉన్నారని తెలిపారు. డ్రగ్స్ తీసుకున్న జూబ్లీహిల్స్ గ్యాంగ్‌లో రాజ్ పాకాల సభ్యుడనే ప్రచారం కూడా జరిగిందన్నారు. బీఆర్ఎస్ హయాంలో జుబ్లీహిల్స్ పబ్‌లకు అనుమతులు ఇప్పించింది రాజ్ పాకాలనే అన్నారు. డ్రగ్స్‌కు స్వర్గం అని చెప్పే సన్ బర్న్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లో నిర్వహించడానికి రాజ్ పాకాల ప్రయత్నించారని ఆరోపించారు. జన్వాడ ఫాంహౌస్ ఘటనపై రాజ్ పాకాల మీడియా ముందుకు వచ్చి వివరణ ఇచ్చి ఉంటే బాగుండేదన్నారు. తాను డ్రగ్స్ తీసుకోలేదని రాజ్ పాకాల నిరూపించుకోవాలన్నారు. విజయ్ మద్దూరి స్టేట్ మెంట్ ఇచ్చారని గుర్తు చేశారు. ఆయన స్టేట్‌మెంట్‌ను తీవ్రంగా పరిగణించాల్సి ఉంటుందన్నారు.

# హైడ్రా బ్లాక్‌మెయిల్ సంస్థ... రేవంత్ రెడ్డిపై హత్య కేసు నమోదు చేయాలి

మొదటిపేజీ తరువాయి ఆత్మహత్య చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వేద్రశ్రీ అనే పాప ఏడుస్తూ పుస్తకాలు తీసుకుంటానంటే కూడా తీసుకోనీయకుండా ఇల్లు కూల్చారని విమర్శించారు. ఇంత అమానవీయంగా ప్రవర్తించడం దారుణమన్నారు. అధికారంలోకి వస్తే ఇందిరమ్మ ఇళ్లు కడతామని... ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇస్తామని చెప్పారని, కానీ ఇప్పటి వరకు ఒక్క ఇల్లు కట్టింది లేదు... పేదల ఇళ్లను మాత్రం కూల్చేశారని ఆరోపించారు. హైదరాబాద్‌లోనే కాదు గ్రామీణ ప్రాంతాల్లో కూడా రేవంత్ రెడ్డి అరాచకం గురించి చర్చించుకుంటున్నారని వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి, ఆయన కేబినెట్ మంత్రులు ఏం చేస్తున్నారో ప్రజలంతా చూస్తున్నారని వ్యాఖ్యానించారు. హైడ్రా పేరుతో బ్లాక్ మెయిల్ దందా చేస్తున్నారా? అని నిలదీశారు. నీ మంత్రులది, నీ తమ్ముళ్లది ఇదే దందానా? బిల్డర్లను బెదిరించి చందాలు తీసుకోవడానికే ఈ ప్రభుత్వం ఉందా? గరీబోళ్ల ఇళ్లు కూలగొట్టి హైడ్రా పేరుతో దందా చేస్తున్నారా? అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. రాష్ట్రంలో ఈరోజు అరాచక ప్రభుత్వం ఉందని ధ్వజమెత్తారు. గరీబోళ్ల పొట్ట కొట్టే ప్రభుత్వ చర్యలపై తాము పోరాడుతామన్నారు. హైదరాబాద్ ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసినందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం పగ బట్టిందన్నారు. కచ్చితంగా ఈ ప్రభుత్వం మీద మనమంతా తిరగబడాలని పిలుపునిచ్చారు.

# హైదరాబాద్ లో నెలరోజుల పాటు ఆంక్షలు

హైదరాబాద్,అక్టోబర్ 29 ( మెతుకు సీమ న్యూస్) : హైదరాబాద్ నగరంలో నెలరోజు లపాటు ఆంక్షలు విధిస్తున్నామంటూ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ ఆదేశాలు జారీ చేశారు. నగరంలో అశాంతిని సృష్టించడానికి పలు సంస్థలు, పార్టీలు ప్రయత్నిస్తున్నాయని విశ్వసనీయ సమాచారం ఉండటంతో ఆంక్షలు విధిస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. నవంబర్ 28 సాయంత్రం ఆరు గంటల వరకు నెల రోజులపాటు నగరంలో సభలు, సమావేశాలు, ధర్నాలు, రాస్తారోకోలు, ర్యాలీలపై నిషేధం విధిస్తున్నట్లు తెలిపారు. ఎక్కడైనా ఐదుగురికి మించి గుమికూడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బిఎన్ఎస్ సెక్షన్ 163 (పాత సీఆర్పీసీ 144 సెక్షన్) కింద ఆంక్షలు విధించినట్లు ఆదేశాల్లో వివరించారు. ఇటీవల సికింద్రాబాద్ లో ముత్యాలమ్మ గుడిపై దాడి ఘటన తర్వాత అల్లర్లు రేగిన సంగతి విదితమే. దీనికి తోడు గ్రూప్–1 విద్యార్థులు, మూసీ నిర్వాసితులు, బెటాలియన్ పోలీసులు వరుస ఆందోళనలతో హైదరాబాద్లో పోలీసులకు శాంతిభద్రతల నిర్వహణ సవాలుగా మారింది. ఈ నేపథ్యంలోనే హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఈ తాజా ఆంక్షలు విధించినట్లు సమాచారం.

# తెలంగాణ సచివాలయ సిబ్బందికి చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ కీలక ఆదేశాలు

హైదరాబాద్,అక్టోబర్ 29 ( మెతుకు సీమ న్యూస్) : తెలంగాణ సచివాలయ భద్రతా సిబ్బందికి చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ (సీఎస్‌వో) కీలక ఆదేశాలు జారీ చేశారు. ఎలాంటి తప్పులు, పొరపాట్లు జరగకుండా చూసుకోవాలని, లేదంటే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సచివాలయం చుట్టూ రెండు కిలోమీటర్ల పరిధిలో 144 సెక్షన్ అమల్లో ఉందని తెలిపారు. సిబ్బంది కదలికలు, సోషల్ మీడియాపై నిఘా ఉందని వెల్లడించారు. పోలీసు అధికారులపై రెచ్చగొట్టే పోస్టులు పెట్టే వాట్సాప్ గ్రూప్‌ల నుంచి ఎగ్జిట్ కావాలని సూచించారు. ప్రభుత్వం, పోలీస్ శాఖకు వ్యతిరేకంగా వచ్చే పోస్టులను షేర్ చేయవద్దని, లైక్ కొట్టవద్దన్నారు. తప్పు జరిగితే శాఖాపరమైన చర్యలు ఉంటాయన్నారు.

# రాజకీయాల్లో రాక్షస క్రీడలు మానేయండి




హైదరాబాద్,అక్టోబర్ 29 ( మెతుకు సీమ న్యూస్) : దసరా పండగకే కాదు... దీపావళి వేళ కూడా రైతులను దివాలా తీయిస్తారా? అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ సర్కారుపై ధ్వజమెత్తారు. రాజకీయాలపై చూపిస్తున్న శ్రద్ధ... ధాన్యం కొనుగోలుపై ఎందుకు చూపించరు? రైతులంటే ఎందుకంత చిన్నచూపు? మీ గారడీ హామీలు నమ్మి మోసపోతున్నందుకా? అని ప్రశ్నించారు. రాజకీయాల్లో రాక్షస క్రీడలు ఆపేసి రైతులను ఆదుకోవడంపై దృష్టి సారించండి అని కేటీఆర్ హితవు పలికారు. రైతుల విషయంలో రాజకీయాలు చేయొద్దని స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాల్లో రోజుల తరబడి ధాన్యం మూలుగుతున్నా... ధాన్యం కొనుగోలు చేయాలని అధికారులకు ఆదేశాలు రావడంలేదని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# డిసెంబర్‌లోపు జూపార్క్ ఫ్లైఓవర్ రెడీ



హైదరాబాద్,అక్టోబర్ 29 ( మెతుకు సీమ న్యూస్) : వానాకాలంలో నీళ్లు నిలిచే 141 ప్రాంతాల్లో ప్రధానంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న 23 చోట్ల సంపుల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. వచ్చే వర్షాకాలంలోపు ప్లాన్ ఆఫ్ యాక్షన్‌లో భాగంగా నగరంలో వాటర్ లాగింగ్ పాయింట్లు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫ్లైఓవర్లు, నాలాల నిర్మాణాల పెండింగ్ పనులపై జీహెచ్ఎంసీ చీఫ్ ఇంజనీర్లు, ఇతర ఉన్నతాధికారులతో సోమవారం మంత్రి సచివాలయంలోని తన చాంబర్‌లో సమీక్ష నిర్వహించారు. నగరంలో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ ఇబ్బందులను అధిగమించేందుకు ఎస్ఆర్‌డీపీలో భాగంగా 48 ఫ్లైఓవర్లను ప్రభుత్వం ప్రారంభించింది. ఇందులో ఆరు వంతెనలు, ఆర్ అండ్ బీ, హెచ్ఎండీఏకి చెందినవి కాగా, జీహెచ్ఎంసీకి చెందిన 36 పనులు ఇప్పటికే పూర్తయ్యాయని చీఫ్ ఇంజనీర్ అధికారులు మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకొచ్చారు. ఎస్ఆర్‌డీపీలో భాగంగా నిర్మిస్తున్న అంబర్‌పేట ఫ్లైఓవర్, ఉప్పల్–నారపల్లివంతెనల పనులు కొనసాగుతున్నాయని వివరించారు. ఆరాంఘర్–జూపార్క్ ఫ్లైఓవర్ పనులు చివరిదశలో ఉండడంతో డిసెంబర్‌లోపు పూర్తిచేయాలని, పెండింగ్‌లో ఉన్న ఇతర నిర్మాణాలను వేగవంతం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. రైల్వే నిర్మిస్తున్న ఆర్వోబీ, సబ్‌స్టేషన్ల తదితర పనులపై విద్యుత్ అధికారులతో సమన్వయం చేసుకోవాలని పేర్కొన్నారు. నాలాలు, సీవరేజ్‌పై ఆరా ఎస్ఎన్‌డీపీలో భాగంగా నాలాల విస్తరణ, పునరుద్ధరణ గురించి సమావేశంలో చర్చించారు. పెండింగ్‌లో ఉన్న నాలా పనులపై మంత్రి ఆరాతీశారు. కొత్త ఫ్లైఓవర్లు, నాలాల నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలు పంపాలని అధికారులను ఆదేశించారు. జీహెచ్ఎంసీతోపాటు పరిసర ప్రాంత మున్సిపాలిటీలు, కార్పొరేషన్లతో సమన్వయం చేసుకొని పెండింగ్ పనులు పూర్తిచేయాలని సూచించారు. సీఆర్ఎంపీలో భాగంగా జీబ్రా క్రాసింగ్ లైన్, సైన్ బోర్డులు, ఇతర రోడ్డు మార్కింగ్‌లు ఎక్కడైనా పెండింగ్ పనులు ఉంటే పూర్తి చేయాలని, కొత్త రోడ్లు అవసరం ఉంటే ప్రతిపాదనలు సిద్ధం చేసి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకురావాలని సూచించారు. సమావేశంలో జీహెచ్ఎంసీ, ఎస్ఆర్‌డీపీ ప్రాజెక్ట్ చీఫ్ ఇంజనీర్ దేవానంద్, ఎస్ఎన్‌డీపీ చీఫ్ ఇంజనీర్ కోటేశ్వరరావు, చీఫ్ ఇంజనీర్ (నిర్వహణ) భాస్కర్‌రెడ్డి, ఆరు జోన్ల ఎస్‌సీలు తదితర అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ హైకోర్టులో లా క్లర్క్ ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల



హైదరాబాద్,అక్టోబర్ 29 ( మెతుకు సీమ న్యూస్) : తెలంగాణ రాష్ట్రంలోని హైకోర్టు ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేసింది. హైదరాబాద్‌లో ఉన్న తెలంగాణ హైకోర్టు ఖాళీగా ఉన్న లా క్లర్క్ పోస్టులను ఒప్పంద ప్రాతిపదికన భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ విడుదల చేసింది. మొత్తం 33 లా క్లర్క్ ఖాళీలను ఈ నోటిఫికేషన్ కింద భర్తీ చేయనున్నారు. ఎంపికైన అభ్యర్థులు తెలంగాణ హైకోర్టు, తెలంగాణ స్టేట్ జ్యుడీషియల్ అకాడమీ, సికింద్రాబాద్‌లలో విధులు నిర్వర్తించాల్సి ఉంటుంది. ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు నవంబరు 23, 2024వ తేదీలోగా ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల వయసు జులై 1, 2024వ తేదీ 30 ఏళ్లకు మించకుండా ఉండాలి. ఓబీసీలకు మూడేళ్లు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు ఐదేళ్లు, దివ్యాంగులకు పదేళ్ల చొప్పున సడలింపు ఉంటుంది. అభ్యర్థులు తప్పనిసరిగా భారతీయులై ఉండాలి. ఏదైనా గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి 'లా' కోర్సులో డిగ్రీ పూర్తి చేసి ఉండాలి. ఇంటర్మీడియట్ తర్వాత రెగ్యులర్ విధానంలో ఐదేళ్ల లా కోర్సు లేదా గుర్తింపు పొందిన యూనివర్సిటీకి అనుబంధంగా ఉన్న కళాశాల నుంచి 3 సంవత్సరాల రెగ్యులర్ లా డిగ్రీతోపాటు దానికి ముందు రెగ్యులర్ విధానంలో 10ం2 సంవత్సరాల పాఠశాల విద్యను చదివి ఉండాలి. లేదా నోటిఫికేషన్ నాటికి లా డిగ్రీలో రెండేళ్లు చదివిన వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. అలాగే దరఖాస్తు చేసుకునే అభ్యర్థులకు కంప్యూటర్ నైపుణ్యాలు తప్పనిసరిగా ఉండాలి. ఈ అర్హతలున్న వారు ఎవరైనా ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తులను సమర్పించడానికి నవంబర్ 23, 2024వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు అవకాశం ఉంటుంది. వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకున్న దరఖాస్తును నింపి, సంబంధిత డాక్యుమెంట్లను జత చేసి ఈ కింది అడ్రస్‌కు పోస్టు ద్వారా దరఖాస్తులను సమర్పించాలి. లా క్లర్క్ పోస్టులకు ఎంపికైన వారు ఉద్యోగ సమయంలో ఏదైనా కోర్సును చదవడం గానీ, మరేదైనా జీతం వచ్చే ఉద్యోగం గానీ చేయకూడదు.

# సి ఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందచేసిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్



సదాశివపేట,అక్టోబర్ 29 ( మెతుకు సీమ న్యూస్) : ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో సదాశివపేట మండలానికి చెందిన 38 మంది లబ్ధిదారులకు రూ. 9,80,000 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సోమవారం అందజేసారు. సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజలు అనారోగ్యానికి గురై దవఖాన ఖర్చులు పెట్టుకోలేని పరిస్థితుల్లో ఉన్నప్పుడు వారికి సీఎం రిలీఫ్ ఫండ్ డబ్బులు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. గత 2014 నుండి ఇప్పటివరకు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలోని మరియు పట్టణాల్లోని పేద ప్రజలకు స్కీము ఎంతో ఉపయోగపడిందని అన్నారు. మండల పార్టీ అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు మాట్లాడుతూ పేద ప్రజలకు ఆరోగ్య ఖర్చుల నిమిత్తము అలుపెరగకుండా ఎల్లప్పుడూ నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేస్తున్నందుకు శాసనసభ్యులు చింత ప్రభాకర్ కు మండల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ గడిల సుధీర్ రెడ్డి, మాజీ ఎంపిటిసిలు మాధవరెడ్డి,సుధాకర్, అల్లం లలిత, సత్యనారాయణ, రాములు, మాజీ సర్పంచులు నవీన్ కుమార్, లక్ష్మారెడ్డి ,నరేష్ గౌడ్ హరిపొద్దీన్, నాగేష్ కుమార్, శేఖర్, సలావుద్దీన్, దశరథ్ కరుణాకర్, సత్యమ్,సంగన్న, డైరెక్టర్ విట్టల్ రెడ్డి, నాయకులు రాజశేఖర్రెడ్డి నర్సింలు, యాదయ్య,శ్రీశైలం, జానిమియా,రాందాస్, రవికుమార్, సర్వేశ్వర్ యాదగౌడ్,శంభు ప్రసాద్, మనోహర్,సామెల్ తదితరులు పాల్గొన్నారు.

---

# సిపిఎం జిల్లా 15వ మహాసభలను జయప్రదం చేయండి

## - సిపిఎం నర్సాపూర్ డివిజన్ కార్యదర్శి కడారి నాగరాజు



నర్సాపూర్,అక్టోబర్ 29 ( మెతుకు సీమ న్యూస్) : మెదక్ జిల్లా భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ 15వ మహాసభలు తూప్రాన్ పట్టణంలో నవంబర్ 2, 3 తేదీలలో లింగారెడ్డి గార్డెన్స్ లో నిర్వహిస్తున్నట్లు సిపిఎం నర్సాపూర్ డివిజన్ కార్యదర్శి కడారి నాగరాజు తెలిపారు. సోమవారం విలేకర్లతో వారు మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో కమ్యూనిస్టుల అవసరం పెరిగిందని గుర్తుచేశారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా, కార్మికుల సమస్యలు పరిష్కరించకుండమ్ లేదన్నారు. రైతు, కార్మిక విధానాలు అవాలంబిస్తూ కార్పొరేట్ శక్తులకు, భూస్వాములకు ఊడిగం చేస్తుందని మండిపడారు. ప్రజలకోసం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తున్న సిపిఎం ప్రభుత్వం ఎలా ఉంటుందో కేరళ రాష్ట్ర ప్రభుత్వాని చూడాలని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలుచేయడంలో విఫలం చెందిందని మండిపడారు. మహిళలకు గృహ జ్యోతి, రైతులకు రైతు బంధు, పింఛండ్లు పెంపు వంటి కీలకమైన హామీలను మర్చిపోయిందని గుర్తుచేసారు. హైదరాబాద్ లో హైడ్రా పేరుతో పెద్ద పెద్ద భవనాలు కూల్చడంలో పరదర్శకత ఉండాలని, అనుమతులు ఉన్న నిరుపేద కుటుంబాల ఇండ్లు కూల్చడం సిగ్గుచెటని హైడ్రా నిరుపేదల జోలికి వెళ్లకుండా తన లక్ష్యం దిశగా అడుగులు ఉండాలని గుర్తుచేసారు. నిరుపేదల ఇళ్లు ఎక్కడైతే కూల్చారో వారికీ వెంటనే పునరావాసం కోసం డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, లేదంటే కాంగ్రెస్ ఇస్తానన్న ఇందిరామ్మా ఇళ్లు ఇవ్వాలని డిమాండ్ చేసారు. మెదక్ జిల్లాకు గతంలో బిఆర్ఎస్ అధికారంలో ఉన్న, నేడు కాంగ్రెస్ అధికారంలో ఉన్న జిల్లాకు చేసిందేమి లేదన్నారు. ముక్యంగా జిల్లా కేంద్రంలో కనీసం లేబర్ కార్యాలయం లేదని, జిల్లాలో అనేక మంది నిరుద్యోగంతో బాధపడుతూ వలసలు వెళ్లిన ఎక్కడ ఒక పరిశ్రమలు నూతనంగా నిర్మించి, ఉపాధి అవకాశాలు కల్పించలేదాన్నారు. హైదరాబాద్ కు అతి సమీపంలో ఉన్న మెదక్ జిల్లాలో ఒక పీజీ కళాశాల ఏర్పడిన పాలకుల నిర్లక్ష్యం మూలంగా స్థలం లేక సొంత భవనం కళాశాలకు లేదని ఉన్న కోర్సులు ఎత్తివేసి చివరకు పీజీ కళాశాల లేకుండపోయే దుస్థితి ఏర్పడిందని గుర్తుచేసారు. ఈ నేపథ్యంలో జిల్లాలో జరుగుతున్న సిపిఎం 15వ మహాసభలలో గత 3సంవత్సరాల పోరాటాలు నెమరువెసుకొని భవిషత్తు కార్యాచరణ రూపొందిస్తూ జిల్లాలో పార్టీ పెరుగుదల ప్రజల సమస్యల పరిష్కారం దిశగా సిపిఎం వెళ్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లేశం, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

---

# నర్సాపూర్ పట్టణంలో 5వ వార్డ్ డ్రైనేజీ పైప్ లైన్ ను పరిశీలించిన చైర్మన్ అశోక్ గౌడ్





నర్సాపూర్,అక్టోబర్ 29 ( మెతుకు సీమ న్యూస్) : నర్సాపూర్ పట్టణంలోని 05 వ వార్డ్ లోని జియో లైన్, డ్రైనేజ్ పైప్ లైన్ ను పరిశీలించిన నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్ అదే వార్డుకి చెందిన అంజయ్య సేటును అనారోగ్యంతో ఉండడం వలన పరామర్శించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ పరశురాం రెడ్డి, ఎన్విరాన్మెంట్ ఇంజనీరింగ్ శ్రీకాంత్, సబ్ ఇంజనీర్ భూపాల్, వాటర్ సప్లై సూపర్వైజర్ వినీత్ రాజ్, నాయకులు, ప్రజలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

---

# ఎలకల మందు తాగిన రెసిడెన్షియల్ విద్యార్థి



కౌడిపల్లి,అక్టోబర్ 29 ( మెతుకు సీమ న్యూస్) : మెదక్ జిల్లా కౌడిపల్లి ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ 8వ తరగతి విద్యార్థి వరుణ్ తేజ్(13) ఎలుకల మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించాడు. తోటి విద్యార్థులు గమనించి ఉపాధ్యాయులకు తెలపగా వెంటనే మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వవడంతో ఆసుపత్రికి చేరుకున్నారు. ప్రస్తుతం విద్యార్థి ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు తెలిపారు.

# గానుగ నూనె తయారీ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్







సదాశివపేట,అక్టోబర్ 29 ( మెతుకు సీమ న్యూస్) : మండల పరిధిలో గల వెంకటాపూర్ గ్రామంలో గానుగ నూనె తయారీ కేంద్రాన్ని ప్రారంభిచారు. ఈ తయారీ ప్రారంభోత్సవనికి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ముఖ్య అతిథిగా రావడం హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎద్దు సహాయంతో తయారి చేసినా నూనె ఆరోగ్యానికి చాలా మంచిదని అన్నారు. ప్రారంభోత్సవం తరువాత తయారీ కేంద్రం ప్రొప్రైటర్ గొల్ల అనిల్ గారికి శుభాకాంక్షలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అంజన్న , సుధీర్ రెడ్డి, నరేష్ గౌడ్, నాగేష్, బాబుజీ, శ్రీనివాస్ రెడ్డి, శంకర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

---

# విద్యార్థులకు కనీస సామర్థ్యాలు వచ్చే విధంగా కృషి చేయాలి

## - ఎన్.శంకర్ మండల విద్యాధికారి






సదాశివపేట,అక్టోబర్ 29 ( మెతుకు సీమ న్యూస్) : సదాశివపేట మండలంలోని ప్రాథమిక పాఠశాల ఎన్కేపల్లి పాఠశాలను సోమవారం ఆకస్మికంగా సందర్శించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు. పాఠశాలలో విద్యార్థులచే తెలుగు, ఇంగ్లీషు చదివించి వ్రాయించడం జరిగిందని, గణితంలో చతుర్విధ ప్రక్రియలు చేయించడం జరిగిందన్నారు. మండలంలోని అన్ని పాఠశాలలో తరగతి వారీగా విద్యార్థులకు కనీస సామర్థ్యాలు, తెలుగు ఇంగ్లీష్ చదవడం, రాయడం అదేవిధంగా గణితంలో చతుర్విధ ప్రక్రియలు వచ్చే విధంగా కృషి చేయాలని, సమయ పాలన పాటించాలని సూచించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఎం సంగీత, సిఆర్పి రాజేశ్వర్ , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

---

# కౌన్సిల్ సమావేశంకు హాజరైన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



నర్సాపూర్,అక్టోబర్ 29 ( మెతుకు సీమ న్యూస్) : పురపాలక సంఘం కార్యాలయం నందు పురపాలక సంఘం చైర్మన్ డి. అశోక్ గౌడ్. అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా స్థానిక శాసన సభ్యురాలు సునీత లక్ష్మారెడ్డి హాజరై మాట్లాడుతూ వివిధ అభివృద్ధి పనులు, మంచినీటి సరఫరా, వీధి దీపములు ఇతర అంశములపై చర్చించి సమావేశములో తీర్మానం చేయడం జరిగిందన్నారు. పురపాలక సంఘం నర్సాపూర్ కార్యాలయానికి రావలసిన నిధుల విషయమై ఉన్నత అధికారులతో ఫోన్లో చర్చించి వెంటనే అట్టి నిధులు విడుదల చేయుటకు కృషి చేస్తానని, వార్డు అధికారుల ద్వారా వార్డుల వారీగా పెన్షన్ల పంపిణీ చేయుటకు, పట్టణంలో మంచినీటి సమస్య తీర్చుటకు రెండు నూతన ట్యాంకులు నిర్మాణం చేయుటకు హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఇట్టి సమావేశంలో కమిషనర్ పి. రామకృష్ణ రావు, వైస్ చైర్ పర్సన్ యం డి నయిముద్దీన్, కౌన్సిలర్లు ఎర్ర గొల్ల లత, ఇస్రాత్ సిద్దిక, ఎరుకలి యాదగిరి, సంగసాని 'సురేష్, రామచందర్, వంటేద్దు సునీత బాల్రెడ్డి, వనముల బుచ్చేష్ యాదవ్, గోడ రాజేందర్, చెలిమేటి లక్ష్మీ నగేష్, ఎర్రగొల్ల మురలీధర్ యాదవ్ తంగేడుపల్లి సరిత ఆంజనేయులు గౌడ్, శ్రీమతి పంబల్ల లలిత బిక్షపతి, మేనేజర్ మధుసూదన్ , ఏఈ కిష్టయ్య, టౌన్ ప్లానింగ్ అధికారి ప్రభాకర్ తహసిల్దార్ శ్రీనివాస్, ట్రాన్స్కో ఏడీఈ వైద్య ఆరోగ్యశాఖ అధికారి రఘువరన్, పురపాలిక సిబ్బంది వివిధ శాఖల అధికారులు పాల్గొనడం జరిగింది.

# ఈఎస్ఐ కార్మికులకు వెంటనే జీతాలు చెల్లించాలి

## - ఆసుపత్రి ముందు సిఐటియు ధర్నా




రామచంద్రాపురం,అక్టోబర్ 29 ( మెతుకు సీమ న్యూస్) : ఈఎస్ఐ కార్మికులకు పెండింగ్లో ఉన్న జీతాలను వెంటనే ఇవ్వాలని సోమవారం ఆసుపత్రి ముందు సిఐటియు నాయకులు ధర్నా నిర్వహించి ఆర్డిఓ, లేబర్ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు జిల్లా కార్యదర్శి సాయిలు, సీనియర్ నాయకులు నర్సింహారెడ్డి, జిల్లా కార్యదర్శి సాయిలు మాట్లాడుతూ చాలీచాలని వేతనాలతో అనేక సంవత్సరాలుగా పని చేస్తున్నటువంటి ఈఎస్ఐ కార్మికులకు నాలుగు నెలలుగా జీతాలు ఇవ్వకపోవడం దుర్మార్గమన్నారు. కాంట్రాక్టర్లు కార్పొరేషన్ వాళ్లు కార్మికులను శ్రమదోపిడి చేస్తున్నారని విమర్శించారు. గత నాలుగు నెలలుగా కార్మికులు జీతాలు లేక అనేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని బతుకమ్మ, దసరా పండుగ కూడా పస్తులున్నటువంటి పరిస్థితి ఉందన్నారు. దీపావళికైనా జీతాలు వస్తాయని ఎదురుచూస్తున్నటు వంటి కార్మికులకు ఇప్పటివరకు ఎలాంటి హామీ లభించలేదు అని అన్నారు. వేల కోట్ల రూపాయలు ఆదాయం కలిగి ఉన్న కార్పొరేషన్ వాళ్లు కార్మికులకు జీతాలు ఇవ్వడంలో ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రశ్నించారు. ఇప్పటికైనా కార్మికులకు వెంటనే జీతాలు ఇవ్వాలని లేదంటే నిరంతరంగా విధులు బహిష్కరించి రోజువారీగా హాస్పిటల్ ముందు బయిటాహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు సురేష్, యాదయ్య, సాయికుమార్, పోచమ్మ, లక్ష్మి, సంతోష తదితరులు పాల్గొన్నారు.

---

# ఎమ్మెల్యే కార్పొరేటర్ కు సదర్ సమ్మేళనం ఆహ్వానం



రామచంద్రాపురం,అక్టోబర్ 29 ( మెతుకు సీమ న్యూస్) : రామచంద్రాపురం డివిజన్ సండే మార్కెట్ లో నవంబర్ 2వ తేదీన నిర్వహిస్తున్న సదర్ సమ్మేళనం కార్యక్రమానికి రావాలని నిర్వాహకులు సోమవారం ఆహ్వాన పత్రికను ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ కు అందించారు. ఈ సందర్భంగా సమ్మేళనం పోస్టర్ను ఎమ్మెల్యే, కార్పొరేటర్ చే నిర్వాహకులు ఆవిష్కరింప జేశారు. ఈ కార్యక్రమంలో సదర్ అధ్యక్షులు పల్సర్ రాజు, ఐలేష్, ఒగ్గు భిక్షపాతి, తొంట నర్సింహా, కారికే అశోక్, ఊరెళ్ళ వెంకటేష్, కారికే కుమార్, కుమ్మరి శ్రీరాములు, కుమ్మరి కుమార్, జీతేందర్ తదితరులు పాల్గొన్నారు.

---

# పెద్ద కంజర్లలో బలవంతపు భూసేకరణ వెంటనే ఆపాలి

- 2013 భూసేకరణ చట్ట ప్రకారం పరిహారం చెల్లించాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు
- కలెక్టరేట్ వద్ద రైతుల ధర్నా కలెక్టర్కు వినతిపత్రం



సంగారెడ్డి బ్యూరో,అక్టోబర్ 29 ( మెతుకు సీమ న్యూస్) : పెద్ద కంజర్లలో బలవంతపు భూసేకరణ వెంటనే ఆపాలని, 2013 భూసేకరణ చట్ట ప్రకారం పరిహారం చెల్లించాలని, సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రభుత్వంను డిమాండ్ చేశారు. సోమవారం సంగారెడ్డి జిల్లా పఠాన్ చెరు మండలంలోని పెద్ద కంజర్ల గ్రామంలోని రైతులు కలెక్టర్ ఆఫీసు వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు మాట్లాడుతూ గ్రామంలో సర్వే నెంబర్120, 121, 125 లలో గ్రామ రైతుల నుండి రాష్ట్ర ప్రభుత్వం సేకరిస్తున్న బలవంతపు భూసేకరణ కార్యక్రమాన్ని వెంటనే ఆపాలని అన్నారు. గ్రామ రైతులకు న్యాయం జరిగే వరకు సిపిఎం పార్టీ అండగా ఉంటుందని అన్నారు. గ్రామంలో నష్టపోయిన ప్రతి ఒక్క రైతుకు 2013 చట్టం నష్టపరిహారం చెల్లించాలని అన్నారు. భూములు కోల్పోయిన ప్రతి రైతు కుటుంబాలకు 300 గజాల ఇళ్ల స్థలం ఇవ్వాలని అన్నారు. హెచ్ఎండిఏ అధికారులు వచ్చి రైతులకు ఎలాంటి నష్టపరిహారం ఇవ్వకుండా బలవంతపు భూసేకరణ కార్యక్రమాన్ని చేపట్టడం దుర్మార్గం అన్నారు. హెచ్ఎండిఏ చర్యల వలన గ్రామ రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం గ్రామ రైతుల నుండి దాదాపు 20 ఎకరాలను గత రాష్ట్ర ప్రభుత్వం టౌన్ షిప్ లా అభివృద్ధి పేరుతో భూసేకరణకు పూనుకున్నదని అన్నారు. గత ప్రభుత్వం రైతుల భూములకు ఒక ఎకరాకు 15 లక్షల 75 వేల రూపాయల చొప్పున ప్రకటించిన సుమారు 100 మంది రైతులకు నేటికీ నష్టపరిహారం అందలేదు. గ్రామంలో గ్రామ సభ నిర్వహించకుండా రైతులకు ఎలాంటి నోటీసులు హెచ్ఎండిఏ ఇవ్వకుండా విలువైన భూములను తీసుకోవటం అన్యాయం అన్నారు. ఇలాంటి భూసేకరణ కార్యక్రమాన్ని చేపట్ట వద్దని, భూసేకరణ కార్యక్రమం చేపట్టిన యెడల పెద్ద కంజర్ల గ్రామ రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని సిపిఎం పార్టీ ఏరియా కమిటీ కార్యదర్శి పి నాగేశ్వరరావు హెచ్చరించారు. గతంలో ఈ యొక్క సమస్య పరిష్కారం కోసం స్థానిక తాసిల్దార్, జిల్లా కలెక్టర్ లకు, మంత్రులకు పలుమార్లు వినతి పత్రం సమర్పించడం జరిగిందని అన్నారు. వందమంది రైతుల్లో పొజిషన్లో ఉండి పట్టా సర్టిఫికెట్లు కలిగి ఉన్నారని పొజిషన్ లో ఉండి పట్టాదారు పాసు పుస్తకాలు కలిగి ఉన్నారని, ఇలాంటి నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం నుండి ఎందుకు నష్టపరిహారం చెల్లించడం లేదని పటాన్చెరు సిపిఎం కార్యదర్శి నాగేశ్వరరావు మండిపడ్డారు లేనిపక్షంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో వ్యకాస జిల్లా కార్యదర్శి నర్సింలు, మాజీ ఎంపీటీసీ సభ్యులు వీరగళ్ల జంగయ్య, ముత్యాలు, నర్సింలు,దుర్గయ్య, నాగేష్ నాగభూషణం, గ్రామ రైతులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

---

# ఘోర రోడ్డు ప్రమాదం..... ఇద్దరు మృతి



సదాశివపేట,అక్టోబర్ 29 ( మెతుకు సీమ న్యూస్) : సదాశివపేటలో జాతీయ రహదారిపై అతివేగం వలన రెండు నిండు ప్రాణాలు కోల్పోవడం జరిగింది. జాతీయ రహదారిపై రెండు లారీలు ఢీకొట్టడం జరిగింది. ఈ ఘటనలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. అయితే ఒక లారీ పంక్చర్ కావడం వలన రోడ్డు ప్రక్కన ఆపిన సదరు లారీ డ్రైవర్, ఆ ఆగి ఉన్న లారీని మరో లారీ అతివేగంగా వచ్చి ఢీకొనడంతో ఈ సంఘటన చోటు చేసుకుంది. ఇందులో మరొకరికి తీవ్రంగా గాయాలైనాయి. గాయపడ్డ క్షతగాత్రుని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని వివరాలు సేకరిస్తున్నారు.

---

# పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మదన్ రెడ్డి శుభాకాంక్షలు



నర్సాపూర్,అక్టోబర్ 29 ( మెతుకు సీమ న్యూస్) : మన రెవెన్యూ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారికి పుట్టినరోజు సందర్భంగా మన మాజీ శాసనసభ్యులు చిలుమల మదన్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

---

# సీఎంఆర్ఎఫ్ నిరు పేదలకు వరం ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి



నర్సాపూర్,అక్టోబర్ 29 ( మెతుకు సీమ న్యూస్) : నర్సాపూర్ మండలం కాగజి మద్దూరు గ్రామానికి చెందిన ఎస్.శెంకర్ అనారోగ్యరిత్యా ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకొని ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా వారికి రూ. 55,000/- (యాభై అయిదు వేలు) చెక్కు మంజూరైంది. ఈ సందర్బంగా మంజూరైన చెక్కును నర్సాపూర్ ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి లబ్దిదారులను కుటుంబ సభ్యులకు నర్సాపూర్ పట్టణ క్యాంపు కార్యాలయంలో అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు చంద్రాగౌడ్ మన్సూర్, యాధా గౌడ్, బాబ్యా నాయక్,సత్యం గౌడ్, నర్సాపూర్ మండల బారాసా పార్టీ అధ్యక్షులు భోగ శేఖర్, షేక్ హుస్సేన్,సూరారం నర్సింలు, నర్సింగ్ రావు, శివ కుమార్, తాజా మాజీ సర్పంచులు ఉమ్లు నాయక్ , సురేష్ గౌడ్, సేనాదిపతి రవి కుమార్, జితేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, జగుపతి, రాకేష్ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

---

# ఉద్యోగ ఉపాధ్యాయులకు పెండింగ్ బిల్లులను వెంటనే చెలంచాలి



నారాయణఖేడ్,అక్టోబర్ 29 ( మెతుకు సీమ న్యూస్) : ఉద్యోగ,ఉపాధ్యాయులకు పెండింగ్ డి ఏ లు పి ఆర్ సి ,ఈ కుబేర్ లో ఉన్న పెండింగ్ బిల్లు లు అన్ని వెంటనే విడుదల చేయాలనీ 4 దశల ఉద్యమ కార్యాచరణ లో భాగంగా నారాయణ ఖేడ్ మండల తహసీల్దార్ కార్యాలయంలోతహసీల్దార్ శ్రీ భాస్కర్ కి వినతి పత్రం అందిస్తున్న తపస్ బృందం ఈ కార్యక్రమంలో జిల్లా బాధ్యులు, మల్లికార్జున్, వినయ్ కుమార్, చంద్ర శేఖర్, చంద్రకాంత్, గంగారామ్, రాజయ్య, రవీందర్, జగదీశ్వర్, రతన్ సింగ్, దశరథం, ప్రతాప్,పాల్గొన్నారు.

---

# 30న నారాయణఖేడ్ లో ఉర్సు ఏ షరీఫ్ గాంధాలు






నారాయణఖేడ్,అక్టోబర్ 29 ( మెతుకు సీమ న్యూస్) : ఈ నెల నారాయణఖేడ్ పట్టణంలోని చిస్తీ నగర్ లో 30వ తేదీన ఉర్సు ఏ షరీఫ్ గాంధాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు మజర్ ఖాన్ చిస్తీ సొనవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. హజ్రత్ ఖాజా షా సయ్యద్ మహమ్మద్ అహ్మద్ ఖాన్ చిస్తీ ఖాద్రి నక్షబంది సహీర్రవర్తి అల్ మిర్జాయి, సుల్తానీ, సబ్జ్ పోష్, ఖిల్లా రహేమతుల్లాహి వార్షికోత్సవాలు గాంధాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సాయంత్రం ఖవాలీ, అన్నదానం కార్యక్రమం ఉంటుందన్నారు. కావున ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

---

# సంగారెడ్డి నూతన ఆర్డీవో గా బాధ్యతలు స్వీకరించిన రవీందర్ రెడ్డి




సంగారెడ్డి బ్యూరో,అక్టోబర్ 29 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి నూతన ఆర్డీవోగా రవీందర్ రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు.

## ప్రజావాణిలో పరిష్కారం అవుతున్న ధరణి పెండింగ్ సమస్యలు

- కలెక్టర్ చొరవతో 9 ఏళ్లకు వారసులకు అందిన పట్టాదారు పాసుపుస్తకాలు
- ధరణి స్పెషల్ డ్రైవ్ లో రైతు సమస్య పరిష్కారం
- సంతోషం వ్యక్తం చేస్తున్న లబ్ధిదారులు



సంగారెడ్డి బ్యూరో,అక్టోబర్ 29 ( మెతుకు సీమ న్యూస్) : గ్రామీణ ప్రాంతాలలో రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం ధరణి పోర్టల్ లో మాడ్యూల్ లలో సమస్య కారణంగా ఎన్నో ఏళ్లుగా గ్రామీణ ప్రాంతాల రైతుల సమస్యలు పరిష్కారానికి నోచుకోక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తెలంగాణ ప్రభుత్వం ధరణి సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమాల నిర్వహణ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాలను చేపట్టింది. ఈ కార్యక్రమాలలో ఏళ్లుగా పరిష్కారం కాని సమస్యలకు అధికారులు పరిష్కరిస్తున్నారు. ఏళ్లుగా పరిష్కారం కానీ తమ సమస్యలు స్పెషల్ డ్రైవ్ ప్రజావాణి కార్యక్రమాల్లో పరిష్కారమైంతుందని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అలాంటి సంఘటన ఒకటి ఇటీవల సంగారెడ్డి జిల్లాలో జరిగింది . సంగారెడ్డి జిల్లా మనూరు మండలం డప్పురు సుశీల 9 సంవత్సరాల క్రితం స్వర్గస్తులు అయ్యారు. ఆమెకు ఇద్దరు వారసులు అమృత్, ప్రేమ్ కుమార్ లు ఉన్నారు. సుశీల పేరు మీద గ్రామ శివారులో సర్వేనెంబర్ 36/ఏ ఏ/3 మూడులో 0.15 ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. సుశీల మరణానంతరం ఆమె వారసులు అమృత్, ప్రేమ్ కుమార్ లు తమ తల్లి పేరు మీద ఉన్న భూమిని తమ పేరు పైకి మార్పిడి చేయాలని మన ఊరు తహసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు. చట్ట ప్రకారం వీరిద్దరికీ తల్లి పేరు పైన ఉన్న ఆస్తి రావాల్సి ఉన్నప్పటికీ చట్టపరమైన వ్యవహారాలు, భూమి పంపకాలలో పారదర్శకత కోసం పాటించాల్సిన విధానాల కారణంగా వారికి భూమిపై చట్టపరంగా హక్కులు నమోదు కావడానికి 9 ఏళ్ల సమయం పట్టింది. ధరణి పోర్టల్ ద్వారా సరలీకరణ కోసం సుశీల వారసులు అక్టోబర్ 07- 2024 న ప్రజావాణి కార్యక్రమంలో తమ తల్లి పేరు పై ఉన్న ఆస్తిని తమకు చట్టపరంగా రావాల్సి ఉన్నప్పటికీ రెవెన్యూ సమస్యల కారణంగా తమ పేరు పైకి రెవెన్యూ అధికారులు మార్చడం లేదని తమ తల్లి పేరు పై ఉన్న భూమిని తమ పేరుపై కి మార్చాలని అమృత్, ప్రేమ్ కుమార్ దరఖాస్తు చేసుకున్నారు . ప్రజావాణి లో తమ వారసత్వాలకు సంబంధించిన ధ్రువపత్రాలను అధికారులకు సమర్పించారు. క్షేత్రస్థాయి పరిశీలనతో సమస్య పరిష్కారం:- దరఖాస్తు స్వీకరించిన అధికారులు వారి సమస్య పరిష్కారం కోసం క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టారు. రెవెన్యూ రికార్డుల పూర్తిగా పరిశీలించి, ఈ రికార్డులను న తర్వాత భౌతిక స్వాధీనతపై విచారణ చేపట్టారు ఇందులో భూమి అనుభవాలపై చర్చించడం స్థానిక ఆవరణలో పరిశీలించడం భూమి చుట్టూ ఉన్న రహదారులు పొరుగు వారితో సంబంధించి సమస్యలు ఉన్నాయా వంటి అంశాలు సైతం కచ్చితంగా ప క్షేత్రస్థాయిలో పరిశీలించి అమృత్ , ప్రేమ్ కుమార్ ను నిజమైన వారసులేనని సుశీల పేరు పైన ఉన్న ఆస్తి వారిద్దరికీ చెందాలని అధికారులు నిర్ధారణకు వచ్చారు. వారసులకు పట్టారు పాసుపుస్తకాలు అందించిన అధికారులు. సమగ్ర విచారణ అనంతరం అధికారులు ఎన్నో ఏళ్లుగా పెండింగ్లో ఉన్న వారి సమస్యకు చట్ట పరమైన పరిష్కారాన్ని చూపారు. చివరకు రెవెన్యూ రికార్డుల లో ప్రేమ్ కుమార్ లకు 699, 700 ఖాతాలలో పేరు నమోదు చేసి వారికి పట్టాదారు పాసుపుస్తకాలు ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కానీ తమ సమస్య ధరణి పోర్టల్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో పరిష్కారం కావడం పట్ల రైతులు అమృత్ , ప్రేమ్ కుమార్ లు సంతోషం వ్యక్తం తమ సమస్య పరిష్కరించిన జిల్లా కలెక్టర్ గారికి రెవెన్యూ అధికారులకు, ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు.

## ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్స్ ను వెంటనే విడుదల చేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్




సంగారెడ్డి,అక్టోబర్ 29 ( మెతుకు సీమ న్యూస్) : తెలంగాణ రాష్ట్రంలో,6500 , కోట్ల రూపాయలు వెంటనే పెండింగ్లో ఉన్నటువంటి ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్స్ ను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్ అన్నారు. సోమవారం ఎస్ఎఫ్ఐ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా సంగారెడ్డి ఎం ఆర్ ఓ కార్యాలయం వద్ద ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా చేయడం జరిగింది. డిప్యూటీ తాసిల్దార్ కి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. మంగళవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జరగబోయే కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయాలని కోరుకుంటున్నామన్నారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 6500 వేల కోట్ల దాకా ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ పెండింగ్లో ఉన్నాయన్నారు రాష్ట్రంలో ఉన్నటువంటి విద్యార్థులు గత మూడు సంవత్సరాల నుండి పెండింగ్ బకాయిలు విడుదల కాకపోవడంతో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేటు డిగ్రీ కళాశాలల యజమాన్యాలు మేము కాలేజీలు నడపలేమని బంధు నిర్వహించి దీక్షలు చేపట్టారన్నారు. ప్రైవేటు యజమాన్యాలు కళాశాలలు బందు పెట్టడం వలన విద్యార్థులు అయోమయంలో పడుతున్నారన్నారు. ఇంత జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారి యొక్క ప్రభుత్వం ఎందుకు విద్య రంగా సమస్యలను పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ గురుకులలకు సొంత భవనాలు లేవన్నారు. అద్దె భవనాల్లో ఉండడం వలన దసరా సెలవులు అయిపోయిన తర్వాత గురుకులాలకు వెళ్తే ప్రభుత్వం ఆ అద్దె భవనాల కిరాయి చెల్లించకపోవడంతో అక్కడ ఉన్నటువంటి భవనాల యజమానులు గేట్లకు తాళాలు వేసిన పరిస్థితి తెలంగాణ రాష్ట్రంలో ఉందన్నారు. ఇంత జరుగుతున్న రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. అలాగే తెలంగాణ రాష్ట్రానికి విద్య శాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటు అన్నారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందుల ను ఎదుర్కొంటున్నారన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యల పైన స్పందించి పెండింగ్లో ఉన్నటువంటి ఫీజు రియంబర్స్మెంట్ ను అలాగే స్కాలర్షిప్స్ ను వెంటనే విడుదల చేయాలి అలాగే రాష్ట్రంలో ఉన్నటువంటి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలన్నారు. లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ,రవి, సాయి , స్వప్న ,నవీన, కవిత, అపర్ణ, రమ్య, తదితరులు పాల్గొన్నారు.

# రేగోడు మండలాలు సస్యశ్యామలం





నారాయణఖేడ్,అక్టోబర్ 29 ( మెతుకు సీమ న్యూస్) : బోరంచ ఎత్తిపోతల తో మనూరు, రేగోడు మండలాలు సస్యశ్యామలం దామోదర్ రాజనర్సింహ, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి అన్నారు. రూ.430.50 లక్షలతో నిర్మించనున్న ఎత్తిపోతల పథకం రెండు ఫీల్డ్ గ్రావిటి మెయిన్స్కి సోమవారం శంఖు స్థాపన చేశారు. గ్రావిటీ మెయిల్ ద్వారా మనూరు మండలంలో 2900 ఎకరాలకు సాగునీరు అందిస్తామని అన్నారు. రూ.259 లక్షలతో నిర్మించనున్న గ్రావిటీ మెయిన్ ద్వారా రేగోడు మండలంలో 500 ఎకరాలకు సాగు నీరు అందించనున్నట్లుగా తెలిపారు. ఆరు మాసల్లో పనులు పూర్తి చేసి చెరువులు నింపాలి. బోరంచ నల్ల పోచమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యే. మారుమూల నారాయణఖేడ్ నియోజకవర్గం బోరంచ లో నిర్మించనున్న ఎత్తిపోతల పథకం ద్వారా రేగోడు మనూర్ మండలాలు సస్యశ్యామలం అవుతాయని అన్నారు.

# ఉచిత పశు వైద్య శిబిరం





హత్నూర,అక్టోబర్ 29 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి జిల్లా హత్నూర మండల పరిధిలోని లింగాపూర్ గ్రామంలో పశుగణ అభివృద్ధి సంస్థ పశువర్ధక శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించినట్లు పశు వైద్య నిపుణులు డాక్టర్ సంధ్యారాణి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కృత్రిమ గర్భధారణ 4 చూడి పరీక్షలు 18 లేక దూడలకు నటన నివారణ పందులు 25 సాధన చికిత్సలు 17 చేయడం జరిగిందన్నారు. పశువులకు ఎలాంటి రోగాలు రాకుండా ప్రతినెల పరీక్షలు నిర్వహించడం సర్వసాధారణం అన్నారు. పశువులకు ఏవైనా సమస్యలు ఉంటే పశువైద్యాధికారులకు సమాచారం ఇచ్చి చికిత్స చేయించుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాజమల్లయ్య, విఎ గోపాలమిత్ర సూపర్వైజర్ అర్జునయ్య,గోపాల మిత్రులు రాజిరెడ్డి, పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## టపాకాయల దుకాణాల ఏర్పాటుకు పోలీస్ అనుమతి తప్పనిసరి




సంగారెడ్డి బ్యూరో,అక్టోబర్ 29 ( మెతుకు సీమ న్యూస్) : దీపావళి పండుగ సందర్భంగా టపాకాయల దుకాణాల ఏర్పాటుకు పోలీస్ అనుమతి తప్పనిసరి అని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటిస్తూ, జనావాసలకు దూరంగా షాప్ లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. దీపావళి పండుగ సందర్భంగా తాత్కాలికంగా టపాకాయల దుకాణాలను ఏర్పాటు చేసే వారు తప్పకుండా సంబంధిత పోలీస్ అధికారుల నుండి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని సూచించారు. అందుకు గాను సంబంధిత సబ్-డివిజన్ పోలీసు అధికారి కార్యాలయంలో సంప్రదించాలని అన్నారు. దుకాణదారులు ఎవరైనా పోలీసు అధికారుల నుండి ముందస్తు అనుమతి లేకుండా టపాకాయల దుకాణాలను ఏర్పాటు చేసినట్లయితే వారిపై ఎక్స్ ప్లోజివ్ యాక్టు 1884 ప్రకారం కఠిన చర్యలు తీసుకొంటామని వెల్లడించారు. టపాకాయల దుకాణాలను నెలకొల్పే వారు తప్పక సంబంధిత పోలీసు అధికారుల అనుమతి పొంది ఉండాలని, టపాకాయల దుకాణాలు ఖాళీ ప్రదేశాలలో జనావాసాలకు దూరంగా ఏర్పాటు చేసుకోవాలి. ఖాళీ ప్రదేశానికి సంబంధించిన స్థల యజమాని నుండి ఎన్.ఓ.సి సర్టిఫికేట్ పొంది ఉండాలి. జనాలు రద్దీగా ఉండే ప్రదేశాలలో ఎలాంటి టపాకాయల షాపులు ఏర్పాటు చేయరాదని . టపాకాయల దుకాణాలలో ఫైర్ ఆక్సిడెంట్ కు సంబంధించి తక్షణం స్పందించే విధంగా ఫైర్ సేఫ్టీ పరికరాలు అందుబాటులో ఉండేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలి. ఈ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలియజేశారు.

## అడ్డగోలు హామీలు ఇచ్చి అరచేతిలో వైకుంఠం చూపిస్తున్నారు

- మండల బీఆర్ఎస్ పార్టీ యువనాయకుడు దాడువై పవన్ కుమార్



రాయికోడ్,అక్టోబర్ 29 ( మెతుకు సీమ న్యూస్) : పదేళ్ల ప్రగతిపథంలో పరుగులు పెట్టినా తెలంగాణ రాష్ట్ర ఆదాయం తగ్గుతుంది కానీ కాంగ్రెస్ నేతల ఆదాయం మాత్రం పెరుగుతుంది అని మండల బీఆర్ఎస్ పార్టీ యువనాయకుడు పవన్ కుమార్ అన్నారు. దీపం ఉన్నప్పుడే ఇళ్లు చక్కబెట్టుకోవాలనే ఆలోచన తో కాంగ్రెస్ నేతలు మూటలు నింపుకునే పనిలో మునిగి తేలుతూన్నారని అన్నారు. ఋ ణమాఫీ చే స్తానని రైతుబంధు పెంచి ఇస్తానని అడ్డమైన వాగ్దానాలన్ని చేసి, ఇవాళ్ళ పెంచిన రైతు భరోసా కాదు కద ఉన్న రైతుబంధును ఎగ్గోటాడు సీఎం రేవంత్ రెడ్డి అని అన్నారు. రాష్టంలో అన్ని వర్గాల ప్రజలు రోడ్ల మీదకు వచ్చి ఆందోళనలు చేస్తూన్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం గతంలో ఎన్నడూ లేని విధంగా 11 నేలల్లోనే ప్రజల నుంచి సర్కార్ పై తీవ్ర వ్యతిరేకత వస్తుంది. హైదరాబాద్ నుండి ఆదిలాబాద్ వరకు అన్ని వర్గాల ప్రజలు ఆందోళనలు, ధర్నాలు చేస్తూ పసి పిల్లల నుండి పండు ముసలి వరకు రోడ్లుక్కెరన్నారు. . ఇదేనా ప్రజాపాలనంటే సీసీఐ కొర్రిలతో పత్తి రైతన్నలు రైతుభరోసా కోసం అన్నదాతలు ఫిజు రియింబర్స్మెంట్ కోసం విద్యార్థులు, బ్యాక్ లాగ్ పోస్టుల కోసం గురుకుల అభ్యర్థులు,ఉద్యోగాల కోసం నిరుద్యోగులు జీతాలు సరిగ్గా రాక ప్రభుత్వ ఉద్యోగులు, అధికార మదం చూసుకోని ఇష్టం వచ్చినట్లు ప్రజలను ఉద్యోగులను కీలు బొమ్మలుగా వ్యవహారిస్తున్నారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదు. అలవిగాని హామీలు ఇచ్చి మాట తప్పుతునందుకు ప్రజల్లో రోజు రోజుకు ఆదరణ తగ్గుతుందని గ్రహించి సీఎం రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నాడని అయన మండిపడ్డారు.

# ఉపాధ్యాయుల డిఏ పిఆర్సి పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి




హత్నూర,అక్టోబర్ 29 ( మెతుకు సీమ న్యూస్) : ఉపాధ్యాయుల డిఏ పి ఆర్ సి పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని కార్యాచరణలో భాగంగా సోమవారం మండల కేంద్రమైన హత్నూర తహశీల్దార్ ఫర్వీన్ షేక్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఉద్యోగులకు ఐదు డిఏలు పెండింగ్ లో ఉన్నాయని మంత్రులుగా సమావేశంలో ప్రస్తావని తీసుకురకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే డి ఏ పి ఆర్ సి పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బకాయి బిల్లు చెల్లించుకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయ సంఘాలను కూడగట్టి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గోవర్ధన్, ప్రవీణ్ కుమార్, గురునాథ్, శివచందర్, తోటి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మనస్థాపంతో విద్యార్థి చెరువులో దూకి ఆత్మహత్య






సదాశివపేట,అక్టోబర్ 29 ( మెతుకు సీమ న్యూస్) : సదాశివపేట మండల పరిధిలో గల మాలపాడు గ్రామంలోని రంజిత్ (19) విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. అయితే తన తోటి విద్యార్థిని పుట్టినరోజుకావడంతో పిలిచినందున సోమవారం తెల్లవారుజామున రెండు గంటలకు వెళ్లడం జరిగింది. పుట్టినరోజుకు వెళ్లిన తను అక్కడ వారి వ్యవహారం చూసిన ఆ అమ్మాయి తల్లిదండ్రులు అతనిని మందలించగా తన స్నేహితులతో పాటు మాలపాడుకు రావడం జరిగింది. మలపాడుకు వచ్చిన తరువాత ఎవరికి చెప్పకుండా సోమవారం ఉదయం 5 గంటలకి తన ఇంటికి వెళ్లకుండా తన విషయం తన ఇంట్లో తెలిస్తే తన తల్లిదండ్రులు ఏమంటారో అని భయపడి తన సెల్ ఫోను మరియు వాహనాన్ని మలపాడు చెరువుగట్టు పై పెట్టి చెరువులోకి దూకి ఆత్మహత్య చేసుకున్నట్టుగా తన తండ్రి శంకరయ్య ఫిర్యాదు చేయడం జరిగింది.సిఐ మహేష్ గౌడ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభిస్తున్నామని వివరించడం జరిగింది.

# పత్తి కొలుగోలు కేంద్రాలు వెంటనే ఏర్పాటు చేయాలి

**- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**



సంగారెడ్డి బ్యూరో,అక్టోబర్ 29 ( మెతుకు సీమ న్యూస్) : జిల్లాలో వెంటనే పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. సోమవారం కలెక్టరేట్లోని మినీ సమావేశం మందిరంలో రెవెన్యూ వ్యవసాయ ,మార్కెటింగ్ శాఖల అధికారులతో పత్తి కొనుగోలు కేంద్రాల ఏర్పాటు పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అత్యధిక విస్తీర్ణంలో 3.51 లక్షల ఎకరాల లో పత్తి పంట సాగు జరిగింది అన్నారు. పండించిన పత్తి పంటను ఏ ఇ ఓ లు తప్పనిసరిగా క్రాఫ్ బుకింగ్ చేయాలన్నారు. వెంటనే జిల్లాలో ఎంపిక చేసిన అన్ని జిన్నింగ్ మిల్లల్లో సిసిఐ ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేయాలి అన్నారు. ఏర్పాటచేసిన ప్రతీసెంటర్లో ఇంటర్ నెట్ సదుపాయాలు ఏర్పాటు చేయాలనీ కలెక్టర్ అధికారులకు సూచించారు. జిమ్మింగ్ మిల్లుల వద్ద లారీల పార్కింగ్ ఇబ్బంది రాకుండా చర్యలు చేపట్టాలన్నారు. పత్తి లారీలు త్వరగా ఖాళీ చేసి కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ ) కి త్వరిత గతిన తరలిం చేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రెవిన్యూ, వ్యవసాయ, మార్కెట్ శాఖ అధికారులు జిన్నింగ్ మిల్లులను ఎప్పటికప్పుడు తనిఖీ లు చేయాలనీ ఆదేశించారు. జిమ్మింగ్ మిల్లులయాజమాన్యం లారీలకు పార్కింగ్ ఏర్పాటు చేయాలి. జిన్నింగ్ మిల్లుల ఏరియా సదాశివపేట లో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పోలీస్ శాఖ అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో రెవిన్యూ అదనపు కలెక్టర్ మాధురి, జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్ , మార్కెట్ శాఖ అధికారులుపాల్గొన్నారు.

# పెద్దమ్మ గూడెంలో పోచమ్మ జాతర



జిన్నారం,అక్టోబర్ 29 ( మెతుకు సీమ న్యూస్) : జిన్నారం మండల పరిధిలోని పెద్దమ్మ గుడి గ్రామంలో గాలి పోచమ్మ అమ్మవారి జాతర ఉత్సవాలను ఘనంగా ఈ ఉత్సవాల్లో జిన్నారం మండల పరిషత్ మాజీ అధ్యక్షులు దమ్మగౌని రవీందర్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్ రెడ్డి, గుమ్మడిదల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింగ్ రావు, మాజీ ఎంపీటీసీలు ప్రతాప్ రెడ్డి, గోవర్ధన్ గౌడ్, శివ, మధు యాదగిరి పెద్దమ్మ గూడెం గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 66 ఫిర్యాదులు



సంగారెడ్డి బ్యూరో,అక్టోబర్ 29 ( మెతుకు సీమ న్యూస్) : ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 66 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, డి ఆర్ ఓ పద్మజ రాణి లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బీ సీ కమిషన్ పర్యటన నేపథ్యంలో పకడ్బందీ ఏర్పాట్లు

**- సన్నాహక సమావేశంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్**




సంగారెడ్డి బ్యూరో,అక్టోబర్ 29 ( మెతుకు సీమ న్యూస్) : రాష్ట్రంలో స్థానిక సంస్థల వారీగా కల్పించాల్సిన రిజర్వేషన్ల దామాషాపై ఆయా రాజకీయ పార్టీలు, సంఘాలు, ప్రజల అభిప్రాయాలను తెలుసుకునేందుకు వీలుగా తెలంగాణ బీసీ కమిషన్ ప్రతినిధుల బృందం ఈ నెల 30 న సంగారెడ్డి జిల్లాకు విచ్చేయనున్న నేపథ్యంలో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అధికారులకు సూచించారు. బీ.సీ కమిషన్ పర్యటనను పురస్కరించుకుని సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ఆయా శాఖల అధికారులకు వారు నిర్వర్తించాల్సిన విధుల గురించి వివరిస్తూ, బాధ్యతలను పురమాయించారు. సంగారెడ్డి, మెదక్ ,సిద్దిపేట ఉమ్మడి జిల్లాకు సంబంధించి ఈ నెల 30న సంగారెడ్డి లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు కమిషన్ చైర్మన్ నిరంజన్ నేతృత్వంలోని బీసీ కమిషన్ స్థానిక సంస్థలలో రిజర్వేషన్ల దామాషాపై అభిప్రాయాలు సేకరిస్తుందని అన్నారు. ఉమ్మడి జిల్లాకు చెందిన వారు రాతపూర్వకంగా తమ అభిప్రాయాలను కమిషన్ కు నివేదించవచ్చని తెలిపారు. అభిప్రాయాల సేకరణ కోసం విచ్చేస్తున్న బీ.సీ కమిషన్ పర్యటన గురించి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. కమిషన్ పర్యటనను పురస్కరించుకుని ఆయా శాఖల వారీగా అధికారులు, సిబ్బందికి కేటాయించిన విధులను తు.చ తప్పకుండా పాటించాలని, అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందస్తుగానే పూర్తి చేసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. అత్యంత కీలకమైన అంశంపై కమిషన్ ప్రజాభిప్రాయ సేకరణ జరుపనున్న దృష్ట్యా, ఈ ప్రక్రియకు ఎక్కడ కూడా ఏ చిన్న అవాంతరం తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. తమ అభిప్రాయాలను కమిషన్ కు నివేదించేందుకు హాజరయ్యే వారికి సహకరించేందుకు వీలుగా హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈ హెల్ప్ డెస్క్ ల వద్ద సరిపడా సిబ్బందిని, అవసరమైన స్టేషనరీని అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. అభిప్రాయాలు తెలియజేయాలనుకునే వారు రాతపూర్వక సమర్పణలు, అభ్యర్థనలను నేరుగా సమర్పించవచ్చని సూచించారు. వారి అభ్యర్థనలతో పాటు నిర్దేశిత నమూనాలో వెరిఫికేషన్ అఫిడవిట్ ఆరు సెట్లను అందజేయాల్సి ఉన్నందున రిజిస్ట్రేషన్, హెల్ప్ డెస్క్ విభాగాల వద్ద విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బంది క్రియాశీలకంగా వ్యవహరించాల్సి ఉంటుందన్నారు. ప్రజాభిప్రాయ సేకరణ అనంతరం వినతి పత్రాలతో కూడిన పూర్తి వివరాలు, వీడియోలు, ఫోటోగ్రాఫ్స్ తదితర వాటిని కమిషన్ కు సమర్పించాల్సి ఉన్నందున అన్నింటినీ జాగ్రత్తగా సిద్ధం చేసుకోవాలని సూచించారు. సన్నాహక సమావేశంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి జగదీష్ ,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలని ప్రజావాణిలో వినతి పత్రం అందజేసిన సిద్దిపేట జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం




సిద్దిపేట,అక్టోబర్ 29 ( మెతుకు సీమ న్యూస్) : సిద్దిపేట జిల్లా సమీకృత కార్యాలయంలో సోమవారం ప్రజావాణి జరగగా దివ్యాంగుల సమస్యలను పరిష్కరించాలని సిద్దిపేట జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం కలెక్టర్ కి వినతి పత్రాన్ని అందజేశారు.వారు మాట్లాడుతూ...డిసెంబర్ 3న ప్రపంచ దివ్యాంగుల దినోత్సవంను సిద్దిపేట జిల్లా కేంద్రంలో తప్పకుండా జరిపించాలనీ,అదేరోజు అర్హులైన వికలాంగులకు స్కూటీలు అందజేయాలనీ,సదరం సర్టిఫికెట్ పొందిన అర్హులైన దివ్యాంగ్యులందరికి పెన్షన్లు ఇవ్వాలనీ,ప్రభుత్వం పెంచిన పెన్షన్ 6016 ఇవ్వాలనీ,తెలంగాణ రాష్ట్రంలో కుల గణనతో పాటు వికలాంగుల యొక్క గణన కూడా చేయాలనీ,అర్హులైన దివ్యాంగ్యులందరికి ఇందిరమ్మ ఇండ్లు మరియు అంత్యోదయ కార్డులు ఇవ్వాలనీ అన్నారు.అలాగే దివ్యాంగులకు సంబంధించిన వ్యవసాయ భూమి 2018 ధరణిలో వేరే వారి పేరిట మాకు తెలియకుండా మారింది ఈ సమస్యపై దివ్యాంగులకు న్యాయం జరిగేలా రెవెన్యూ వారు ప్రత్యేక చొరవ తీసుకొని ఎవరి భూమి వారికి రికార్డు అయ్యేలా చర్యలు తీసుకోవాలని,మళ్లీ ఇలాంటివి జరగకుండా చూడాలని వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సంక్షేమ సంఘం వ్యవస్థాపకుడు దండు శంకర్,సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు చిట్టేల సంపత్,సీనియర్ నాయకుడు గడ్డం శ్రీనివాస్ రెడ్డి,వేల్పుల ప్రవీణ్ పాల్గొన్నారు.

# రైతుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఏవో కు వినతి పత్రం



సిద్దిపేట,అక్టోబర్ 29 ( మెతుకు సీమ న్యూస్) : బీసిద్దిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు చల్లారపు తిరుపతిరెడ్డి ఏవో రెహమాన్ కు రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని వినతి పత్రం అందజేశాడు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...రైతు భరోసా వెంటనే రైతులకు అందించాలని,ఎటువంటి షరతులు లేకుండా రైతులకు రెండు లక్షల వరకు వెంటనే రుణమాఫీ చేయాలని,అలాగే సన్న వడ్లతో పాటు దొడ్డు వడ్లకు 500 బోనస్ ఇవ్వాలని రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి,బాల్ రెడ్డి,మోహన్ రెడ్డి,కత్తుల నరసింహారెడ్డి,అత్తిని కుమారు,తదితరులు పాల్గొన్నారు.

Printed,Published and owned by baindla Srinivas,Madava nagar,Sangareddy-502001,Telangana State,
Phone No. 9032793832 Mail id:methukuseemanews@gmail.com